## ఘనంగా ముగ్గురమ్మల ఉత్సవం



**అల్లూరు, జనవరి 6 ప్రభాతవార్త :** అల్లూరు గ్రామ దేవతలైన శ్రీగంగమ్మ, శ్రీ కలుగోలమ్మ, శ్రీ పోలేరమ్మ అమ్మవార్ల ఉత్సవాన్ని మంగళవారం ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం కుమ్మరి వారి అచారంతో మొదలైన చద్ది నివేదన కార్యక్రంలో 1001 చద్దికుండలతో మహిళా భక్తులు ఊరు గ్రామం నలుమూలల నుంచి బయలుదేని కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి చేరుకొని విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియమ్మ ఆధ్వర్యంలో మహిలలు చద్దికుండలు నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా బయలుదేరి అల్లూరుపేటలోని శ్రీ పోలేరమ్మ, అమ్మవారికి చద్ది నివేదించారు. ఆలయంలో శ్రీ పోలేరమ్మ తల్లి బంగారు చీరలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ గంగమ్మ తల్లి ముత్యాల చీర అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా ప్రత్యేక అలంకారంలో ఉన్న శ్రీ కలుగోలమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. రాజకీయ నాయకులు అధికారులు, అమ్మవార్లను దర్శించుకొన్నారు. ఈ అమ్మవార్ల ఉత్సవాలను తిలకించేందుకు రాష్ట్రంలోని నలుమూలల నుండి బంధువులు అధికసంఖ్యలో వచ్చారు.దీంతో గ్రామంలో పండగ వాతావరణాన్ని తలపించింది. అమ్మవార్ల ఆలయాను ప్రత్యేకపూతతో విశేష విద్యుత్ దీపాలంకరణతో అలంకరించగా గ్రామం మొత్తం విద్యుత్ దీప అలంకరణతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు. రాత్రివేళ శ్రీ గంగమ్మ శ్రీకలుగోలమ్మ, శ్రీ పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సమాజంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలన్నదే జనసేన లక్ష్యం



**అనుమసముద్రంపేట , జనవరి6 ,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన జనసేన కార్యకర్త కప్పుల వెంగళరావు(బన్నీ) ఆయన భార్య షేక్ రమీజాతో కలిసి గత కొన్ని నెలలుగా ఏఎస్‌పేటలో నివాసం ఉంటున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో వెంగళరావుకి కాళ్ళు విరగడం వలన తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో ఛైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు జనసేనపార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఈనియర్ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ ఆత్మకూర ఉనియోజకవర్గం తరపున వెంగళరావుకు 28వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇది కేవలం ఆర్థికసహాయం మాత్రమే కాకుండా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలను ఆచరణలో చూపించే ఒక ఉదాహరణ అన్నారు. సమాజంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలవాలన్న పవన్‌కళ్యాణ్ సంకల్పాన్ని ముందుకు తీసుకెళుతూ జనసేన పార్టీ తన ప్రతి జనసైనికుడిని కుటుంబ సభ్యుడిగా భావిస్తూ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు. ఇలాంటి కష్టకాలంలో మన జనసైనికుడికి అండగా నిలిచిన ప్రతి నాయకుడు, వీరమహిళ, జనసైనికుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు జిల్లా నాయకులు జమీర్, కృష్ణారెడ్డి, రవికుమార్, రుషికేష్‌యాదవ్, పవన్‌యాదవవ్, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు ఏఎస్‌పేట మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, ఆత్మకూరు టౌన్ సీనియర్ నాయకులు గడ్డం వంశీకృష్ణ, సంగం మండల సీనియర్ నాయకులు దాడి భానుకిరణ్, నెల్లూరు జిల్లా జాయింట్ సెక్రటరీ వనం పవన్, ఆత్మకూరు రూరల్ మండల సీనియర్ నాయకులు తోడేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు టిడిపి నాయకులు సన్మానం



**కొడవలూరు,జనవరి 6 ప్రభాతవార్త:** ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు ని టిడిపి మండల సీనియర్, యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చములు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లం రెడ్డి సురేష్ రెడ్డి, కోవూరు వెంకీ,నక్క రమణయ్య,పంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ఎలక్ట్రికల్ ఆటో ఏర్పాటు



**కొడవలూరు,జనవరి 6 ప్రభాతవార్త:** మండలంలోని గండవరం పంచాయతీకి ఇంటింటికి వెళ్లి తడి,పొడి చెత్త సేకరణ కొరకు నూతన ఎలక్ట్రికల్ ఆటోను ఏర్పాటు చేశారు.మండల తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీలను గుర్తించి పారిశుధ్యం కొరకు ఈ ఎలక్ట్రికల్ వాహనాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్యాంసుందర్, గ్రామ సర్పంచ్ రాజకుమారి, పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి సుజిత, టిడిపి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలి



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :**గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు బాల్యవివాహాలు నియంత్రించి నిషేధ చట్టంపై అవగాహన పెంచుకోవాలని కావలి లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. కావలి రూరల్ మండలం కట్టకిందపాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో మంగళవారం బాల్యవివాహాల నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడూ తెలిసితెలియని వయస్సులో బాల్యవివాహలు నిర్వహించడం చట్టరిత్యానేరమని పేర్కొన్నారు. ఇలాంటి వివాహాలకు ప్రోత్సహిస్తే జైలుశిక్ష జరిమానాలు కూడా ఉంటాయన్నారు. బాలికలకు 18సంవత్సరాలు, బాలురకు 21సంవత్సరాల వచ్చే వరకు ఆగి వివాహాలు నిర్వహించుకోవచ్చు నని తెలిపారు. అనంతరం న్యాయవాది ఏలీషాబాబు మహిళలకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త ఉప్పాల మమత, తల్లారి కమల, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు



**గూడూరు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధి లోని పోటు పాలెంలోని గ్రామ సమీపంలో ఆర్టీవో కార్యాలయంలో 37వ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ఆర్టీవో కిశోర్ కుమార్ మాట్లాడుతూ రవాణా రంగంలో డ్రైవర్లు కీలక పాత్ర అని, వారి ఆరోగ్యం దృష్ట్యా ప్రవీణ్ ఐ కేర్ ఆసుపత్రి సహకారంతో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏంవిఐ జకీర్, ఏఎంవిఐ ప్రభాకర్, శాంతి, ఆర్టీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి : ఏఎంవిఐ ప్రభాకర్



**గూడూరు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఏఎంవిఐ ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ, పోటు పాలెం కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేసి, అపరాధ రుసుంను విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనాలు, హెల్మెట్ ధరించని, లైసెన్సులు లేని 16 మంది వాహన దారులకు 95 వేల రూపాయల అపరాధ రుసుమును విధించి, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం వాహన దారులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించారు. ఈయన వెంట ఆర్టీవో సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఏఎంసీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త - వైద్యం :** వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సారథ్యంలో నెల్లూరులోని మద్రాస్ బస్టాండ్ వద్ద నున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఏ ఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 150 మంది వ్యాపారస్తులు, కార్మికులు, ఉద్యోగులకు డాక్టర్ రామకృష్ణ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో దృష్టిలోపించిన 10 మందికి ఆపరేషన్‌లు చేసేదుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచిత ఆపరేషన్‌లు చేయనున్నట్లు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పిఆర్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించిందని తెలిపారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళ,గురువారాల్లో అవసరమైన వారికి దాదాపు 25 మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు .బుధవారం కూడా నిర్వహించే ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు పాల్గొని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అసోసియేషన్ కార్యదర్శి అజీజ్, జిల్లా అగ్రిట్రేడ్, మార్కెటింగ్ అధికారి అనిత కుమారి, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కే జిలాని భాష, తుళ్లూరు బాబు, నారాయణ ఇలియాజ్, రెగ్యులర్ సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు భాషలో చమత్కారం అద్భుతంగా ఉంటుంది



**నెల్లూరు క్రైం, జనవరి 6, ప్రభాతవార్త :** మన తెలుగు భాషలో చమత్కారం అద్భుతంగా ఉంటుందని, తీయనైన తెలుగులో కమ్మనైన చమత్కారాలు కోకొల్లలనీ, శంకర నేత్రాలయ యూఎస్ఎ పాలకమండలి సభ్యులు, ప్రముఖ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ నిపుణులు, డాలస్ నగరం నుండి వచ్చిన డాక్టర్ ఊరిమిండి నరసింహారెడ్డి పేర్కొన్నారు. చేతన సంగీత,సాహిత్య,సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నగరంలోని టౌన్ హాల్ ఆవరణలో ఉన్న వర్ధమాన సమాజం రీడింగ్ హాల్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మన తెలుగు సిరిసంపదలు సాహిత్యంలో చమత్కారం అనే అంశంపై ఆయన ఉపన్యసించారు. తన ఉపన్యాసంలో ఆయన, చమత్కారం కలిగి ఉన్న పొడుపు పద్యాలు, ప్రహేళికలు, జాతీయాలు, పదభ్రమకాలు పొడుపుకథలు మొదలైనవాటిని వివరించారు. హాస్యం, సరదా, మేధస్సు లను సమన్వయపరుస్తూ ఆయన చేసిన ప్రసంగం సాహిత్యాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. తరువాత డాక్టర్ నరసింహారెడ్డిని నిర్వాహకులు, అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, లాయర్ వారపత్రిక సంపాదకులు తుంగా శివప్రభాత్ రెడ్డి మాట్లాడుతూ ఖీమన తెలుగు సిరిసంపదలు వంటి అంశాలు సాహిత్యాన్ని ప్రజలకు మరింత దగ్గర చేస్తాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఇమామి ఆగ్రోటెక్, కృష్ణాపట్నం వైస్ ప్రెసిడెంట్ ఎం.వి నారాయణ మూర్తి ఇలాంటి సభల ప్రాముఖ్యతను వివరించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న మురళీకృష్ణ హోటల్స్, పిక్నిక్ ఐస్ క్రీంస్ ఎండీ వీరిశెట్టి హజరత్ బాబుమాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని తెలియ జేశారు. మరొక ఆత్మీయ అతిథి, ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ పి. రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సాహిత్యం మానవ వికాసానికి అద్భుత సాధనమని పేర్కొన్నారు.ఆ తరువాత అతిథులను నిర్వాహకులు సన్మానించారు. చేతన సంస్థ నిర్వాహకులు కార్యదర్శి వై.శేషగిరీశం,వి.ఆర్. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, బొగ్గరపు రాధాకృష్ణయ్య, ఎన్. బలరామయ్య నాయుడు,జి.సుభద్రాదేవి, శ్రీలక్ష్మి,వాసంతి,డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి, పెరుగు రామకృష్ణ, దోర్నాల హరిబాబు, వేదం సూర్య ప్రకాశం, జి.ఎస్.మురళీకృష్ణ, చేతన కార్యవర్గ సభ్యులు సుబ్బారాయుడు, వై.విశ్వనాథం, కెపిఎన్, గట్టుపల్లి ఆది శేషు,ఎ.జయ ప్రకాష్, చలంచర్లభాస్కర రెడ్డి,అధిక సంఖ్యలో సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నపాలెంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ



**తోటపల్లి గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఒక గ్రామానికి నాలుగు పర్యాయాల్లు కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభకు తహసిల్దార్ సుధీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 1471 పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందులో అత్యధికంగా వెంకన్నపాలెం గ్రామానికి 563 పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడమే గ్రామసభల లక్ష్యమన్నారు. ఈ నెల 20,27 తేదీల్లో మండలంలోని పలు గ్రామాల్లో మరోసారి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ సుధీర్ తెలిపారు. గ్రామసభల ద్వారా రెవెన్యూ సంబంధిత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షుడు చింత సీతారామయ్య, మత్స్యకార యువ నేతలు పామంజి రామకృష్ణ, పేటంగారి వెంకటేశ్వర్లు, మండల అధికారులు ఆర్ఐ యశ్వంత్, విఆర్ఓ రమణయ్య, మండల సర్వేయర్ మహబూబ్ బాషా, సచివాలయ హౌసింగ్ అధికారి జోష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన



**తోటపల్లి గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :**మండలంలోని కోడూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరినాట్లు వేసుకున్న రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జింకులోప సవరణ, ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల ప్రాధాన్యత, వరి పంటలో కలుపు నియంత్రణ వంటి అంశాలపై వివరించారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అవసరమైన పనిముట్ల కోసం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందవచ్చని రైతులకు తెలియజేశారు. వరి పంటలో సామూహిక ఎలుకల నియంత్రణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడంతో పాటు, రైతులందరికీ ఉచితంగా రెటాల్ బ్రోమోడైలిన్ ఎలుకల మందును సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త వినీత, డీఆర్సీ వ్యవసాయ అధికారి మధురిమ, మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి, గ్రామ సహాయకులు పద్మ, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 9న ఇందుకూరుపేట తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ఎన్నికలు



**తోటపల్లి గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘం ఇందుకూరుపేట తాలూకా విభాగానికి సంబంధించిన ఎన్నికలను ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఆర్.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎన్నికలు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమావేశ మందిరంలో జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అదే రోజున సంఘానికి సంబంధించిన సమస్త సభ్యుల సమావేశాన్ని కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకూరుపేట తాలూకా విభాగం పరిధిలో ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాలు ఉండటంతో, ఈ రెండు మండలాలకు చెందిన ప్రభుత్వోద్యోగులు మరియు సంఘ సభ్యులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ ప్రతినిధులను స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ఎన్నికలకు సి.హెచ్. లక్ష్మణ్ కుమార్ పరిశీలకులుగా, జె. సురేష్ సహాయ ఎన్నికల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## మోటారు బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



**దగదర్తి, జనవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దామవరం జాతీయ రహదారి క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం కావలి నుండి నెల్లూరు వైపు వెళ్తున్న మోటారు బైక్ అదుపు తప్పి పడి పోయింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న కావలికి చెందిన మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది, దగదర్తి పోలీసులు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అవకాయ్ అమరావతి ఫెస్టివల్లో మార్షల్ ఆర్ట్స్ వర్క్ షాపు క్రీడాకారులకు ఆహ్వానం

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవకాయ్ అమరావతి ఫెస్టివల్ ఆఫ్ సినిమా, కల్చర్, లిటరేచర్‌లో భాగంగా ప్రత్యేక క్రీడా కార్యక్రమాలు జరగనున్నాయి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి సర్క్యులర్ ద్వారా తెలియజేశారని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం. పాండురంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా జనవరి 9,10,2026 తేదీలలో విజయవాడలోని భవాని ఐలాండ్లో ప్రత్యేక మార్షల్ ఆర్ట్స్ వర్క్ షాపు నిర్వహించబడతాయి. ఈ వర్కా షాప్‌లో కరాటే, తైక్వాండో, జూడో, వుషు, ఇతర మార్షల్ ఆర్ట్స్ విభాగాలు చెందిన క్రీడాకారులు పాల్గొనవచ్చు అన్నారు. జిల్లాలోని మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు, కోచ్లు, అకాడమీలు, విద్యాసంస్థల విద్యార్థులు ఈ వర్క్ షాప్ లలో పాల్గొని రాష్ట్ర స్థాయి ఉత్సవాలలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి క్రీడాకారులకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు లేదా అసోసియేషన్ ప్రతినిధులు వెంటనే నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కార్యాలయాన్ని సంప్రదించి, తమ పేర్లను తేది: 07.01.2026న సాయంత్రం 4.00 గంటలలోపు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరముల కొరకు శ్రీమతి ప్రసన్న లక్ష్మి, రీజినల్ డైరెక్టర్, టూరిజం, విజయవాడ 9989345777, శిల్పా జిల్లా టూరిజం అధికారి ఎన్టీఆర్ జిల్లా 9491504449, నోడల్ అధికారి అండ్ డిఎస్‌డిఓ, ఎన్‌టిఆర్ 2: 9866134016 వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యం. పాండురంగారావు తెలిపారు.

## ప్రజల భద్రత కోసమే కార్డెన్ సెర్చ్



**వింజమూరు, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు. వింజమూరు పట్టణంలోని బీసీ కాలనీలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా మొత్తం 47 వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటిలో 44 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతా భావం పెంచడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. అదే విధంగా రహదారి ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ కోఆరు. బీసీ కాలనీ వాసులను డీఎస్పీ శ్రీధర్ పలకరించి సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని కోరారు. కొందరు మహిళలు కూలి పనికి వెళ్ళిన డబ్బులు కూడా ఒక పెద్ద మనిషి ఇవ్వలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పిలిపించి మాట్లాడుతామని ఓ కంప్లైంట్ ఇవ్వాల్సిందిగా ఆయన మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి సీఐ వెంకట నారాయణ, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్, కలిగిరి ఎస్సై ఉమాశంకర్, కొండాపురం ఎస్సై మాల్యాద్రి, వరికుంటపాడు ఎస్సై రఘునాథ్, జలదంకి ఏఎస్సై సుబ్బారావు, కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపురంలో 104సేవల్లో నిర్లక్ష్యం



**సైదాపురం, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి వారి ఇంటి ముంగిటికే వెళ్లి ప్రభుత్వ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 104 సేవలు మండలంలో వైద్యాధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతుంది. దీంతో ప్రజలకు సరిగ్గా వైద్యం అందే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రోజు 104 వాహనం ఉదయం 9గంటలకు బయలుదేరి గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించాలి. కానీ వైద్యాధికారుల నిర్లక్ష్యం, 104 సిబ్బంది అలసత్వంతో 10గంటలు కావస్తున్నా ఆరోగ్య కేంద్రంలోనే 104 వాహనం కదిలే పరిస్థితి లేదు. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన 104 సిబ్బంది, వైద్యాధికారులు సమయపాలన పాటించకపోవడంతో 104 వాహనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ఉంది. 104 వైద్య సేవల పథకం నీరుగారిపోకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## ఆయుష్ విధానాలపై మరింత అవగాహన అవసరం



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన ఆశా కార్యకర్తల అవగాహన పుస్తకాన్ని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ నిరంజన్ ఆశా కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా హోమియో వైద్యుడు డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ పాత్ర పోసిస్తున్న ఆశాలకు ఆయుష్ విధానాలపై మరింత అవగాహన కల్పించి తద్వారా ప్రజలను సంపూర్ణ ఆరోగ్యం పొందేలా చేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. అలోపతి విధానాలతో తగ్గని అనేక రోగాలను సైతం ఆయుష్ ద్వారా నయమయ్యాయన్నారు. ముఖ్యంగా సరైన ఆహారపు అలవాట్లు యోగా తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ఆయుష్ వైద్య విధానాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ పలు సూచనలు చేశారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకుని నాలుగు పర్యాయాలు ఆ గ్రామంలో రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి గానూ గ్రామ సభ నిర్వహిస్తున్నామని, దీనిని ఇనమడుగు ప్రాంత రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనమడుగు గ్రామ పంచాయతీలో రెవెన్యూపరమైన సమస్యలు ఏమైనా ఉంటే లిఖిత పూర్వకంగా అర్జీల రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 25 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ బషీర్, గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, రైతులు ఉన్నారు.

## వైభవంగా సంకటహర చతుర్థీ



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం సంకటహర చతుర్థీ పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వెలసి ఉన్న విఘ్నేశ్వరునికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేక పూజలను ఘనంగ చేపట్టారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరెంటోళ్ల జనబాటను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో కరెంటోళ్ల జనబాటను నిర్వహిస్తున్నామని, దీనిని ఆయా గ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో మంగళవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనబాట సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కిందకు వేలాడుతున్న వైర్లు అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాట్లు తదితర అంశాలపై నిశిత పరిశీలన చేపట్టి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ట్రాన్స్‌కో ఏఈ ప్రదీప్, రూరల్ ఏఈ గిరిధర్, ట్రాన్స్‌కో సిబ్బంది ఉన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేసే వీఆర్వోలు ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా వచ్చే అర్జీలతో పాటు గ్రామ సభలు నిర్వహించినప్పుడు వచ్చే అర్జీలను నిశిత పరిశీలన చేపట్టాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అన్ని గ్రామాల వీఆర్వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో పాస్ పుస్తకాలు ఇచ్చే సమయంలో సంబంధిత రైతు దగ్గర నుంచి పాత పాస్ బుక్కులతో పాటు వారి వేలిముద్రతో సహా ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఈ కేవైసీ కూడా సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, సర్వేయర్ రమేష్ గౌడ్, వీఆర్వోలు ఉన్నారు.

## మార్తాటి లక్ష్మయ్య నేత్రదానం



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** కావలి తుఫాన్ నగర్‌కు చెందిన మార్తాటి లక్ష్మయ్య(63) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుమారుడు మార్తాటి రామారావు రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇచ్చి నేత్రాలను దానం చేశారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి చెందిన కార్నియా రికవరీ స్పెషలిస్టు గోళ్ళ సులీల్ లక్ష్మయ్య కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇది తమ కుటుంబంలో జరిగిన మూడవ నేత్రదానమని పేర్కొన్నారు. పట్టణంలో నేత్రదానంపై ప్రజలలో అవగాహన పెరగడంలో తనవంతు పాత్ర వహించిందని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 161వ నేత్రదానమని కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకే వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కరం కొరకే వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని గూడూరు మండల పరిధిలోని కందలి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు ప్రజా సమస్యలను తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అంధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త - వైద్యం :** రూడ్స్ చారిటబుల్ ట్రస్టు, పీఎంపీ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్య ంలో మంగళవారం, నెల్లూరు డైకస్ రోడ్ సెంటర్‌లోని రూడ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాల యంలో ఏలూరు హర్షవర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, వారి తల్లిదండ్రులు ఏలూరు రాకేష్, కవిత అందజేసిన నిత్యవసర సరుకులను, వికలాంగుల సేవా సంస్థ లోని దివ్యాంగులైన అంధులకు అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీఎంపీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ సమాజానికి పీఎంపీ రూడ్స్ సంస్థలు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థి దశ నుంచి పిల్లలను సన్మార్గంలో నడిపించల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. తమ పిల్లలు సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలిగి మంచి పౌరులుగా ఉండేందుకు వారిచ్చే ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ తల్లిదండ్రులు రాకేష్, కవితలను అభినందించారు. సమాజంలో నిస్సహాయ స్థితిలో అనేక మంది వృద్ధులు, వికలాంగులు, అంధులు, అభాగ్యులు, అన్నార్తులు ఉన్నారని వారికి దాతలు ముందుకు వచ్చి ఏదో విధంగా తమ సహాయ, సహకారాలు అందజేసి సమాజంలో వారు ఒంటరి వారు కాదు అనే భావన వారిలో కలిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ షేక్ రసూల్, పీఎంపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ భాషా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అధ్యక్షులు కుదుముల సుబ్బారావు, కళ్యాణ భారతి ట్రస్టు ఛైర్మన్ భారతి, కీర్తి టెక్నాలజీ ఛైర్మన్ చంద్రిక,హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్ రోస్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ గ్రామాన్ని సందర్శించిన డిపిఒ



**బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం జొన్నవాడ గ్రామాన్ని డిపిఒ వసుమతి సందర్శించారు.పంచాయితీలో రికార్డులు పరిశీలించారు .అనంతరం గ్రామంలో పారిశుద్యం పరిశీలిం చారు. పంచాయితీ సర్పంచ్ పెంచలయ్యకు,పంచాయి సెక్రట రీకి పలు సూచనలు ఇచ్చారు.జొన్నవాడ పుణ్యక్షేత్రం నిత్యం రద్దిగా ఉంటుంది. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో సచివాల యం సిబ్బంది ఉన్నారు.

## మామిడిపూడిలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం



**ముత్తుకూరు, జనవరి 6, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం మామిడిపూడి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానికులతో కలిసి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గ్రామంలోని వీధులను శుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో యువత, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోని వీధులు శుభ్రంగా ఉంచుకోవాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సరస్వతి సుబ్బారావు, సతీష్ రెడ్డి,రహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## కున్నం శివరామిరెడ్డి మృతి వైసిపి పార్టీకి తీరనిలోటు



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, గౌరవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కున్నం శివరామిరెడ్డి మృతి అత్యంత భాదాకరమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కున్నం శివరామిరెడ్డి వైసిపి పార్టీ అభివృద్ధికి అందించిన సలహాలు, సేవలు మరువలేనివని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతున్నికోరుకోవడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి నా ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ సర్వేశ్వరుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరకోవడం జరిగిందన్నారు.

## ఉపాధిహామీ పాత చట్టాన్ని అమలు చేయాలి



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి విబిఆర్ఎంజి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పాత ఎంఎన్ఆర్ఈజిఏ చట్టాన్ని కొనసాగించి అమలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి రాధాక్రిష్ణయ్య తుమ్మల వెంకయ్య గడ్డం మాల్యాద్రి, వెంకటస్వామి ఉప్పాల యనాదయ్యలు పాల్గొన్నారు. మంగళవారం సచివాలయాల్లో వినతిపత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడారు రెండువందల రోజులు పనిదినాలు అదే విధంగా బడ్జెట్‌లో రూ.2.50కోట్లు కేటాయించాలని ఏడాది పూర్తిగా పని కల్పించాలని తెలిపారు. మండలంలోని ఆర్‌సిపాలెం, గౌరవరం జలదంకి మండలం జలదంకి, బ్రాహ్మణక్రాక కమ్మువారిపాలెం, చిన్నకాక, బోగోలు మండల బోగలు, పాతబిట్రగుంట, కొండాపురం మండలం బీమవరం పాడు గ్రామాలతో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, రైతులు, ఉపాధి కూలీలు అదికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మినగల్లులో వన్‌మంత్ - వన్ విలేజి - పోర్‌విజిట్స్



**బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినల్లు గ్రామంలో వనమంత్-వన్ విలేజి- పోర్ విజట్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొదటి విజిట్ నిర్వహించారు. ఈ సభకు అద్యక్షు రాలుగా బొర్రు పూజత వ్యవహారించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన జిల్లాలో జిల్లా కలెక్టర్ ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా మాదృష్టికి తీసుకొని రావాలని తహసి ల్దారు సూచించారు. మా పరిధిలో కాకపోతే జిల్లా స్దాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కు రిస్తామని అన్నారు.ఈకార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ప్రజలందరు దీనిని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు మల్లికార్జున,సిఎస్ డిటి వేణు, ఆర్ఐ శాంతకుమారి, విఆర్ఓ వెంకటేశ్వర్లు , అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి ,నాయకులు బొర్రురాము పాల్గోన్నారు.

## వృద్ధమహిళను దత్తత తీసుకొన్న విశ్రాంత హెచ్ఎం



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** కావలి పట్టణ నివాసులు విశ్రాంత హెచ్ఎం సంయుకత సేవా సంస్థ సీనియర్ సభ్యులు ఎం.అజిత్‌బాబు జన్మదినం సందర్భంగా మంగళవారం రాష్టట సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 స్ఫూరితతో పట్టణంలోని శివరామసుబ్బయ్య గిరిజన కాలనీలో దుర్బర జీవితాన్ని గడుపుతున్న ఒంటిరి వృద్ధ మహిళ చిలకమ్మను దత్తత తీసుకొని నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పి-4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానంతం మాట్లాడుతూ అజిత్‌బాబు వృద్ద మహిళను దతతత తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతిదాతలు అజిత్‌బాబును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అద్యాపకులు ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్రలు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులను కాలరాస్తున్నారు




**నెల్లూరు సిటీ, జనవరి 6, ప్రభాతవార్త :** గిరిజన హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆందోళన చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ను ఇతర కులాలు అనుభవించడాన్ని వారంతా తప్పు పట్టారు. నగరపాలక సంస్థ మేయర్‌గా మరో గిరిజన మహిళకు కేటాయిస్తామని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల భాగంగా 40 ఏళ్లకు గిరిజన మహిళలకు మేయర్ పదవి దక్కితే దానిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం ఎన్నో కుట్రలు, కుతంత్రాలను పన్నడం దారుణమన్నారు. ఇదేనా రాజ్యాంగాన్ని గౌరవించడం అంటూ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అవిశ్వాస తీర్మానం పెడితే మాజీ మేయర్ స్రవంతికి ఓటు వేస్తారని, దీంతో ఓడిపోతామని తెలిసి కార్పొరేటర్లను భయభ్రాంతులకు గురిచేసి చివరకు కిడ్నాప్‌లకు కూడా తెగబడటం శోచనీయం అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారంతా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యానాది గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సంఘం, ఆల్ ఇండియా దళిత ఫోరం రైట్స్ డిస్టిక్ సెక్రెటరీ బత్తిన లక్ష్మణ శేఖర్, సంఘాల మహాకూటమి జిల్లా ఉపాధ్యక్షుడు ఏకశిరి మురళి, యానాది సంఘాల మహాకూటమి జిల్లా అధ్యక్షుడు ఏకుల సుధీర్ బాబు,యానాది సంఘాల నాయకులు సేవూరి శ్రీనివాసులు,మహిళానాయకురాలు మైనంపాటి లక్ష్మి,గిరిజన సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి పద్మ, కమతం సీనయ్య, వెంకటే శ్వర్లు, ప్రభాకర్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## విలుకానిపల్లిలో రెవెన్యూ గ్రామసభ



**తోటపల్లి గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :** మండలంలోని విలుకానిపల్లి గ్రామ పంచాయతీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సభలో గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి పావని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుధీర్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఈ సభలో తహసీల్దార్ సుధీర్ మాట్లాడుతూ, రైతుల భూమి హక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా భూమి సంబంధిత సమస్యలు పరిష్కారమవడంతో పాటు రైతులకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి పావని మాట్లాడుతూ విలుకానిపల్లి గ్రామ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రెవెన్యూ సభల ద్వారా గ్రామస్థులకు ప్రత్యక్షంగా సేవలు అందడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మురళి, వార్డు సభ్యులు, వార్డ్ మెంబెర్ సురకత్తి శ్రీనివాసులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభకు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## బి.ఎం.ఆర్ ను కలిసిన బ్రైట్ మేనేజ్మెంట్ గ్రూప్ డైరెక్టర్



**బిట్రగుంట జనవరి 6 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీద మస్తాన్ రావుయాదవ్ ను సోమవారం బ్రైట్మేనేజమెంట్ గ్రూప్ డైరెక్టర్ శేషు యాదవ్ కలిసిశాలువా బొకే తోటి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. 2026 మరెన్నో విజయాలు సాధించాలని జిల్లా లో అభివృద్ధి పథంలో నడుపుతూ రాజకీయపరంగా మరేంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.

## కావలి డివిజన్‌గౌడ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** కావలి డివిజన్ గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి చేతల మీదుగా ఆవిష్కరణచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గౌడులు ఐక్యతతో ముందుకు సాగాలని మీ ఇంటి వ్యక్తిగా నేను ఉన్నానని తెలిపారు. ఈకార్యక్రంలో డివిజన్ గౌడసంఘం అద్యక్షులు పంది పెనుగొండయ్యగౌడ్, పట్టణ అధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాసులుగౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల శీనుగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంపాని వంశీగౌడ్, కావలి రూరల్ అధ్యక్షులు తుళ్ళూరు వెంకట రమణయ్యగౌడ్, పట్టణ కార్యదర్శి తాత వెంకటేశ్వర్లు గౌడ్, రూరల్ కార్యదర్శి తాత రామ్మోహన్‌రావుగౌడ్, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్వ అభ్యాస శిక్ష



**విడవలూరు, జనవరి 6 ప్రభాతవార్త:** మండలం ఊటుకూరు గ్రామంలో రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు వేరుశనగ పంట సాగు విధానాలను ప్రధాన శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్ వివరించి తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ మారుతీ దేవి మాట్లాడుతూ వేరుశనగ పంటలో సూక్ష్మ పోషకాలు వినియోగం, అవశ్యకత వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శివ జ్యోతి వేరుశనగ పంట వేసిన రైతులకు జిగురు అట్టలు, వేప గింజలు, కషాయం, లింగకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త విజయకుమార్, కోవూరు ఏడిఏ జి.అనిత, ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, వి ఏ ఏ ప్రవీణ్, చెంచులక్ష్మి పాల్గొన్నారు.

## బోగోలులో యూనిఫైడ్ సర్వే తనిఖీ



**బిట్రగుంట జనవరి 6 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలో సోమవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాల తిప్పలో యూనిఫైడ్ సర్వేని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సర్వే చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కుటుంబంలోని అందరి సభ్యుల వివరాలను సేకరించాలని ఆయన ఆదేశించారు .

## స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన



**కావలి, జనవరి 6 ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా స్థానిక పురపాలక సంఘ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సమావేశపు మందిరంలో స్వచ్ఛసర్వక్షన్‌పై నిర్వహించవలసిన పలు కార్యక్రమాలు పారిశుద్ధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నిషేదం వంటి అంశములపై మంగళవారం మున్సిల్ కమిషనర్ శానిటరీ సెక్రటరీలకు అవగాహన కల్పించి ఆదేశాలు జారీచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్, ఎన్విరాన్‌మెంటు సెక్రటరీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

**దగదర్తి, జనవరి 6, ప్రభాతవార్త :** స్థానిక విద్యుత్ కార్యాలయంలో నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని ఏఈ ఖాజా ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఇతర సభ్యులు పాల్గొని వినియోగదారులకు పరిష్కారం కానీ సమస్యలను రాతపూర్వక ఫిర్యాదుల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## విద్యతోనే పేదరికం పోయి సమానత్వం వస్తుంది



**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరులో వక్ఫ్‌బోర్డు స్థలంలో నిర్మించబడుతున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణాన్ని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే ఆదివారం నుంచి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ, సీఎం రమేష్ 20 కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించి వక్ఫ్‌బోర్డుకు అప్పగిస్తాని తెలిపారు. నెల్లూరులో తాను మేయర్‌గా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన పీఎస్ఎం స్కూల్ మున్సిపల్ ఇంటర్మీడియట్ కాలేజీల గురించి గుర్తు చేశారు. ఇది వక్ఫ్‌బోర్డు ఆస్తి అని ఎవరికి ఇవ్వడం లేదని స్కూల్ నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ వక్ఫ్‌బోర్డే చూస్తుందని తెలిపారు. నెల్లూరులో వక్ఫ్‌బోర్డు స్థలంలో స్కూల్ నిర్మిస్తున్నామని తెలిశాక గుంటూరు, కర్నూలు, విజయవాడ నుంచి దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. వారు కూడా సీఎస్ఆర్ నిధులు తీసుకొస్తామని స్కూల్ కట్టేందుకు స్థలం కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు. నెల్లూరులో కూడా ఒకరిని చూసి మరొకరు ప్రోత్సాహంతో స్కూళ్లను నిర్మిస్తున్నారని తెలుగుదేశం హయాంలో స్కూల్స్ ఎరా సాగుతుందని నెల్లూరులో మంత్రి నారాయణ ఎంపీ వేమిరెడ్డి విద్యను ప్రోత్సహిస్తున్నాని అన్నారు. విద్యతోనే పేదరికం పోయి సమానత్వం వస్తుందని మా ప్రభుత్వ హయాంలో పేదరికం వల్ల చదువుకోలేకపోయాం అన్న మాట వినిపించకూడదన్న ఆలోచనతో పని చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఎంతగానో ప్రోత్సహిస్తున్నాని జూన్ లోపు ఫేస్ వన్ పూర్తి చేస్తామని తెలిపారు. వైసీపీ నేతలు స్కూల్ విషయంలోఇందేమైనా మైసూల్ ప్యాలెస్సా అని విమర్శిస్తున్నాని, పేద బిడ్డల కోసం ఐదు ఎకరాల్లో ప్లే గ్రౌండ్‌తో పాటు బాహుబలి తరహా స్కూల్‌ను నిర్మిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెసిడెన్షియల్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాగ్బార్డ్ స్థలంలో ఇంత పెద్ద స్కూల్ నుండి నిర్మించడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కరిముల్లా, నన్నే సాహెబ్, జాఫర్ షరీఫ్, సాబీర్ ఖానన్, ఇంతియాజ్, షాషా, ఇక్బాల్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాలు పంపిణీ



**వింజమూరు, జనవరి 6, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని నందిగుంట పంచాయతీలో రైతులకు రెవెన్యూ శాఖ అధికారులు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక టీడీపీ నేతలు హాజరయ్యారు. సర్పంచ్ చిలకల కాజారెడ్డి రైతులను ఉద్దేశించి టీడీపీ నాయకులు చిలకల వెంకటరెడ్డి జయంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఫొటోలు పాస్ పుస్తకాలపై ముద్రించి పంపిణీ చేశారని, ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలోని రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నాఉ. మొత్తం గ్రామంలో 437 పాస్ పుస్తకాలకు గాను మొదటి విడత 105 పాస్ పుస్తకాలను ప్రస్తుతం పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవితేజ, విలేజ్ సర్వేయర్ హరి తదితరులు ఉన్నారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ప్రసాద్ నాయుడు



**శానాయపాళెం(రాపూరు), జనవరి06ప్రభాతవార్త :** మండలంలోని శానాయపాళెం గ్రామంలో మంగళవారం ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు రైతులకు పంపిణీ చేశారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాసుపుస్తకాలపై ముద్రించిన పోటోలను తోలగించి ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం వున్న చంద్ర బాబు నాయుడు రైతులకు వారి అస్తిపై వారికి హక్కు కల్పించేలా ఈ పాసుపుస్తకాలను రూపోందించడం జరిగిందరి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండపనేని శివాజి, సంజీవులు, సుధాకర్, మనోహర్, కమ్మ సిద్దేశ్వర రావు, గండపనేని ఈశ్వరయ్య, చిమ్మిరి ఉదయ బాస్కర్, పలువరు రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులున్నారు.

## కత్తులు దూయనున్న కోళ్లు

**కోట, జనవరి 6 ప్రభాతవార్త:** సంక్రాంతికి కోట మండలంలోని తీరప్రాంతంలో పందెం కోళ్లు కత్తులు దూయనున్నాయి. మూడురోజులు పాటు పెద్దఎత్తున పందేలకు నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. గత సంవత్సరం కూడా భారీస్థాయిలో కోడిపందేలు నిర్వహించారు. ఇక్కడికి కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి పందెంరాయుళ్లు తరలి వచ్చారు. అదేవిధంగా ఈ సారి కూడా భారీస్థాయిలో పందేలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొత్తపట్నం, గోవిందుపల్లి, ఊనుగుంటపాలెం గ్రామాల్లో కోడిపందేలు నిర్వహిస్తుండటంతో పోలీసులు దాడులు చేశారు. పందెం కోళ్లను వేల రూపాయలు ఖర్చు చేసి పందేనికి సిద్ధం చేస్తున్నారు. వాటికి బాదం, పిస్తాపప్పు, కర్జూరా, అంజీరా, తాటిబెల్లం ఆహారంగా ఇస్తున్నారు. ఇందుకు కోళ్లకు వేలల్లో ఖర్చు చేస్తున్నారు. మరోపక్క కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ఎస్ఐ పవన్‌కుమార్ హెచ్చరించి ఉన్నారు.

## నేను టీడీపీలోనే కొనసాగుతున్న - ఎంపీటీసీ గవ్వల



**వింజమూరు, జనవరి 6, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లిఖార్జున ప్రస్తుతం నేను టీడీపీలోనే కొనసాగుతున్నానని తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారం రోజుల క్రితం టీడీపీ కార్యాలయం నుండి తక్కెళ్ళపాడు గ్రామానికి వెళ్లుండగా మార్గమధ్యంలో వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు వ్యక్తులు నన్ను బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ క్రమంలో సోమవాం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు సమావేశ మందిరానికి వెళ్తుండగా తమ సమీప బంధువులు నన్ను తీసుకెళ్లారని ఎవరు కిడ్నాప్ చేయలేదని తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీ పార్టీ గుర్తుపై ఎంపీటీసీగా గెలిచి నాలుగు నెలల క్రితం టీడీపీలో చేరానని, ప్రస్తుతానికి ఆ పార్టీలోనే కొనసాగుతున్నానని తెలిపారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 12 ఎంపీటీసీలకు గాను ఎనిమిది మంది వైఎస్సార్ సీపీ తరుపున ముగ్గురు స్వతంత్ర ఎంపీటీసీలుగా ఒకరు జనసేన తరుపున ఎన్నికయ్యారు అన్నారు. వైఎస్సార్‌సీపీలో వర్గాలు కారణంగా ఒకరి తరుపున నలుగురు మరొకరి తరుపున నలుగురు చొప్పున ఎంపీటీసీలు విడిపోయారన్నారు. తాను గెలిపించుకున్న ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు జనసేన అభ్యర్థులతో తన వద్ద నున్న నలుగురు ఎంపీటీసీలు వైసీపీ తరుపున నలుగు ఎంపీటీసీలు కలిసి ఎంపీపీ అభ్యర్థిగా మోహన్‌రెడ్డిని రెండున్నర ఏండ్లు ముందుగా కొనసాగేటట్లు ఆ తరువాత నా సతీమణి హైమావతి మిగతా కాలం కొనసాగేటట్లు ఒప్పందం చేసుకున్నామన్నారు. అయితే ఈ ఒప్పందాన్ని మోహన్‌రెడ్డిఉల్లంఘించడంతో తాను అవిశ్వాస తీర్మానం ద్వారా ఎంపీపీని తొలగించారన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు సమక్షంలో ముగ్గురు వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలతో పాటు వైఎస్సార్‌సీపీ ఎంపీపీగా ఉన్న మోహన్‌రెడ్డి కూడా టీడీపీలో చేరారు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో ఊటుకూరు ఎంపీటీసీ గవ్వల మల్లిఖార్జున పార్టీలో చేరారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ తరుపున కేవలం ముగ్గురు ఎంపీటీసీలు ఉన్నారు. వారం రోజుల క్రితం ఈనెల 5వ తేదీన జరిగే ఎంపీపీ ఎంపిక పక్రియని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో సమావేశమై ఇంటికి వెళ్తున్న ఊటుకూరు ఎంపీటీసీను వైఎస్సార్‌సీపీ నేతలు కిడ్నాప్ చేసి తీసుకెళ్లడంతో తమ ఎంపీటీసీ ఆచూకీ కోసం అప్పట్లో పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. సోమవారం జరిగిన ఎంపీపీ ఎన్నిక వచ్చిన ఊటుకూరు ఎంపీటీసీ గవ్వల మల్లిఖార్జునను వారి సమీప బంధువులు వైసీపీ నేతల వద్ద నుండి తీసుకెళ్లారే తప్ప ఎవరు కిడ్నాప్ చేయలేదన్నారు. వైసీపీ కుట్ర రాజకీయాలు చేసి టీడీపీ పైన మా ఎమ్మెల్యే పైన బురదజల్లే కార్యక్రమం చేస్తుందని సహించమని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో టీడీపీ సత్తా చాటి అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా రాజకీయాలు చేయాలని ఇప్పటికైన కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ డైరక్టర్ కోదూరు నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి చేబ్రోలు వసంతరావు, వింజమూరు పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, నాయకులు కర్ణం శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ నల్లగొండ సృజన, ఎంపీటీసీ సభ్యులు వనిపెంట హైమావతి, ఆనంగి రమణయ్య, సాదం మౌనిక, బసిరెడ్డి సుమలత, కాటం ప్రసన్న, పల్లా పురుషోత్తం, నాయకులు కాటం రమణారెడ్డి, కర్ణం శ్రీనివాసులు నాయుడు, అంకి పెద్దన్న, రామ్మోహన్, రాయుడు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట లో లాడ్జీలను తనిఖీ చేసిన సంగం సిఐ



**అనుమసముద్రంపేట, జనవరి6 ,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని లాడ్జీలను మంగళవారం సంగం సిఐ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పలు లాడ్జీల్లో రిజిస్టర్లను తనిఖీ చేసి నిర్వాహకులకు సూచనలు చేశారు. అసాంఘిక శక్తులకు, అనుమానాస్పద వ్యక్తులకు రూములు ఇవ్వరాదన్నారు. నిబంధనలు పాటించకఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఐ వెంట స్థానిక ఎస్ఐ సైదులు, ఎఎస్ఐ భాస్కర్‌రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



**కొడవలూరు, జనవరి 6 ప్రభతవార్త:** మండలం తలమంచి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మట్టి పరీక్షలను అనుసరించి ఎరువులు వాడుకున్నట్లయితే అవసరంలేని ఖర్చులు తగ్గుతాయి.అలాగే సేంద్రియ ఎరువులు వాడినట్లయితే కర్బన శాతం పెంచుతు నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ మారుతీ దేవి రైతులకు తెలియజేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం పొదలకూరు ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీ ప్రసన్న రాజేష్ మాట్లాడుతూ వరిలో వివిధ రకముల కాల పరిమితుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరావు,వీఏఏ షబీనా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాంప్రసాద్, అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ చేసి పాస్ పుస్తకం పొందండి : తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందచేయాలని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొన్ని అనివార కారణాల వలన హాజరు కాలేకపో యారు. మండల అధికారులు, నాయకులు ఆధ్వర్యంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పాత పాస్ పుస్తకాలను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేసి, కుటుంబంలో ఎవరైనా ఒకరు ఈ కేవైసీ ఆన్లైన్ చేసి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను పొందాలని తెలియజేశారు. ఎవరికైనా పాస్ పుస్తకాలు రాని ఎడల తెలియపరచండి వాటిని కూడా మంజూరు చేసి అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు కొంతమంది రైతులు పాస్ పుస్తకాలను బ్యాంకుల్లో రుణాలు కొరకు అందిచున్నారు. వాటిని కూడా సంబంధిత అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి పరిష్క రించడం జరుగుతుందన్నారు. కొంతమంది రైతులు ఇతర రాష్ట్ర, జిల్లాలలో ఉన్నారు అలాంటి వారికి కుటుంబంలో ఎవరైనా ఈ కేవైసీ తదుపరి పాస్ పుస్తకం పొందవచ్చని తెలిపారు. మండలంలో 16రెవిన్యూ గ్రామాలకు గాను 14గ్రామాలలో రీ సర్వే చేయగా వాళ్లకి ప్రభుత్వం నుండి పాస్ పుస్తకాలు రావడం జరిగింది. మిగిలిన రెండు గ్రామాల్లో కూడా త్వరలోనే రీ సర్వే పరిష్కారం చేస్తామన్నారు.అనంతరం టిడిపి నాయకులు చేతుల మీదగా తహశీల్దార్,ఎంపీడీవో వెంకట సుబ్బారావు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కోవూరు నియోజకవర్గ రైతు అధ్యక్షులు పల్లం రెడ్డి సురేష్ రెడ్డి, యువ నాయకులు కోవూరు వెంకీ, గుండాలమ్మపాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, నక్క రమణయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టాలి



**కోవూరు, జనవరి6ప్రభాతవార్త:** కోవూరు మండలం పాటూరు, గుమ్మల దిబ్బ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్య క్రమంలో భాగంగా సామూహిక ఎలుకల నివారణ ఏ విధంగా చేపట్టాలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పొలంలో ఎలుకల నివారణకు ప్రభు త్వం బ్రమోడయోలిన్ ఎలుకల నివారణ మందును ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. ఈ మందు వంద గ్రాములకు ఐదు కిలోల బియ్యం, 100 ఎంఎల్ నూనె కలిపి చిన్న చిన్న పొట్లాలుగా చేసి వరి పొలంలో ఎలుకల కన్నాల వద్ద ఉంచాలన్నారు. ఈ మందును సామూమికంగా కలియపెట్టుకోవాలని అప్పుడు మాత్రమే ఎలుకలను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. అదేవిధంగా ఈ-పంట నమోదుకు ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చందన, ప్రభ, రైతులు ఉన్నారు.

## చెట్టును ఢీకోన్న ఆటో..వ్యక్తికి గాయాలు



**శానాయపాళెం(రాపూరు), జనవరి6ప్రభాతవార్త:** మండలంలోని శానాయపాళెం గ్రామం వద్ద నెల్లూరు.రాపూరు రోడ్డులో మంగళవారం గూడ్సు ఆటో చెట్టును ఢీ కోన్న సంఘటనలో ఆటో డ్రైవర్ మస్తాన్‌కు తీవ్రగాయా లయ్యా యి.పోదలకూరు నుండి పాత ఇనుపసామాను వ్యాపారం నిమిత్తం రాపూరు వస్తున్న ఆటో శానాయపాళెం గ్రామం వద్ద అదుపుతప్పి చెట్టును ఢీ కోట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు బాగం దెబ్బతినగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమచారం అందుకున్న రాపూరు 108 సిబ్బంది ఈయంటీ నాగరాజు, ఫైలెట్ అబ్దుల్ ఖాదర్‌లు సంఘటనా స్థలానికి చేరుకోని భాదితునికి ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం పోదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రైతుల భూములకు రక్షణగా రాజముద్రతో పాసుపుస్తకాలు



**సంక్రాంతిపల్లి(రాపూరు), జనవరి 6ప్రభాతవార్త :** రాష్టంలో రైతుల భూములకు రక్షణగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రాపూరు సోసైటీ బ్యాంకు మాజీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సంక్రాంతిపల్లి సచివా లయంలో ఆయన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఈ పాసు పుస్త కాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహశిల్దార్ అశోక్, గ్రామ రెవెన్యూ అధికారి ఏటూరు మదన్ మోహన్ రెడ్డి, పలువురు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళరాదు

### గంజాయి బ్యాచ్ ని రోడ్డుపై నడిపించిన కోవూరు పోలీసులు
### పోలీసులు తీరుపై ప్రజల్లో హర్షాతిరేకాల



**కోవూరు జనవరి 6 ప్రభాతవార్త** జల్సాలకు అలవాటు పడ్డ యువత.విశాఖపట్నం ఒరిస్సా బోర్డర్ ప్రాంతాల నుంచి గంజాయితీసుకొని వచ్చి చుట్టుపక్కల మరియు నెల్లూరు నగరంలో వెంకటేశ్వరపురం ఎన్టీఆర్ నగర్ బాలాజీ నగర్ ఏరియాల్లో అమ్మకాలు చేయడం జరుగుతుంది ఈ విధంగా నెల్లూరు కోవూరు ఇనమడుగు సెంటర్ ప్రాంతాలకుసంబంధించి వెంకీ ఉదయ్ సుబ్రహ్మణ్యం ఎస్.కె అక్బర్ శ్రీనాథ్ తదితరులు గంజాయి అమ్మకాలు చేయడం వారిపై గట్టిగా నిగా ఉంచి మంగళవారం మధ్యాహ్నం వారి దగ్గర నుంచి మూడు లక్షల పైగా విలువచేసే ఆరున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ మేరకు ఆరుగురిని స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బజాజ్ సెంటర్ వరకు కాలినడకన తీసుకువచ్చారు. ఈ. సందర్భంగా సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూవాళ్లని అరెస్టు చేసి చట్టప్రకారం వాళ్లకి కఠినంగా శిక్ష పడేదాని కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్రిక మిత్రుల ద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి గంజాయి సమాజంలో ఒక అత్యంత భయంకరమైనటువంటి నేరాలు చేసే దానికి ప్రోద్బలం చేస్తుంది భవిష్యత్తుని బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకునే దానికి దోహద పడవద్దని యువతకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత కొద్ది కాలంగా తమకు కొందరు గంజాయి పై సమాచారం ఇచ్చారని వారి పేర్లు గోప్యంగా ఉంచి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పి సూచనలతో తాను ఎస్ఐ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టామన్నారు ఈ మేరకు వారు ఆరుగురిని అదుపులో తీసుకొని కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు ఎక్కడైనా గ్రామాల్లో గంజాయి అమ్మకాలు కానీ సేవిస్తున్నట్టుగాని తమకు సమాచారం ఇస్తే అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై ముత్యాలరావు ఏఎస్ఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ పోలీసులు ఉన్నారు

## గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో ఘరానా మోసం

### - ముగ్గురు నిందితుల అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, జనవరి 6 ప్రభాతవార్త:** గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను నెల్లూరు దర్గామిట్ట పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.దర్గామిట్ట సీఐ కళ్యాణ్ రాజు సమాచారం మేరకు నెల్లూరుకు చెందిన గొర్లె విజయ్ కుమార్, అన్నెపోగు మహేంద్ర కుమార్, సంక్రాంతి సునీల్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రాంతంలో విహాన్ గ్రామీణ ఫుడ్స్ అండ్ బేవరేజెస్ అనే సంస్థను ఆరు నెలల కిందట స్థాపించారు. పచ్చళ్ళు, పొడులు, పులి రకాల చిరు తిండి పదార్థాలు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన ఆయా వంటకాలను సరఫరా చేస్తామంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలో గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో సుమారు 400కు పైగా ఫ్రాంచైజీల ఏర్పాటుకు ఆహ్వానించగా పలువురు ఆసక్తి చూపారు. వారి వద్ద నుండి ఒక్కో ఫ్రాంచైజీ ఏర్పాటుకు రూ. 3 నుండి 4 లక్షల వంతన నగదు తీసుకుని అనుమతి ఇచ్చారు. వారందరికీ వీరే పలు ఆహార పదార్థాలను సరఫరా చేస్తూ వచ్చారు. ఒక నెలపాటు సక్రమంగా జరిగిన సరఫరా తర్వాత సక్రమంగా చేయలేకపోయారు. ఫ్రాంచైజీలకు నగదు తీసుకున్నప్పటికీ సకాలంలో సరకు సరఫరా చేయలేకపోతుండడంతో వారి నుండి ఒత్తిడి ఎక్కువైంది. కొద్దిరోజుల పాటు వారికి ఏదో ఒకటి చెబుతూ కాలం వెళ్లదీశారు. చివరకు వీరి వల్ల నష్టపోయిన ఫ్రాంచైజీల ఫిర్యాదు మేరకు రెండు రోజుల కిందట కేసు నమోదు చేసుకున్న దర్గామిట్ట పోలీసులు మంగళవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టు అనుమతితో రిమాండ్‌కు తరలించారు. సుమారు రూ. 40లక్షల వరకు వీరు మోసం చేసినట్లు పోలీసుల ఫిర్యాదు ద్వారా తెలుస్తున్నప్పటికీ అసలు మొత్తం రూ.కోట్లలో ఉంటుందని తెలుస్తోంది.

## కోటలో సహకార సంఘ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**కోట, జనవరి 6 ప్రభాతవార్త** సహకార సంఘంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు కోట సహకార బ్యాంకు ఉద్యోగులు మంగళవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు, ఊనుగుంటపాలెం సిఇఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు తమ సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు. జీఓ నంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సహకార సంఘాల షేర్ ధనంపై 6 శాతం డివిడెంట్ ఇవ్వాలని, సొసైటీ ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని, 2019 నుంచి 2024 వరకు పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ఎన్‌సిసిబి బ్యాంకు ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాలో ఊనుగుంటపాలెం, నెల్లూరుపల్లి కొత్తపాలెం, చిట్టేడు, తిన్నెలపూడి, సిద్ధవరం సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాస్ పుస్తకాలు



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ ఆవరణంలో మంగళవారం ప్రభుత్వం రాజముద్రతో నూతనంగా అందించిన పాస్ పుస్తకాలను రైతులకు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య మాట్లాడుతూ గతంలో మాదిరిగానే కాకుండా ప్రస్తుతం పాస్‌పుస్తకాలు రాజముద్రతో నూతనంగా ప్రింట్ చేయించడం జరిగిందన్నారు. ఇందులో ఏమైనా తప్పుఒప్పులు ఉంటే ఈ నెల 9వ తేదిలోగా సంబంధిత రైతులు తహసీల్దార్ కార్యాలయంలో పూర్తి నివేదికలతో ఫిర్యాదులు చేయాలన్నారు. అనంతరం వాటిని నిశితంగా పరిశీలించి రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, టీడీపీ నాయకులు చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, రైతులు ఉన్నారు.

## విజయవాడలో కొనసాగుతున్న నిరసన దీక్షలు



**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మంగళవారం విజయవాడలో సహకార శాఖ ఉద్యోగులంతా నెల్లూరు జిల్లా నుంచి తరలి వెళ్లి అక్కడ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ఉమ్మడి నెల్లూరు జిల్లా యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఉద్యోగుల డిమాండ్ల పోరాటంలో భాగంగా ఐదు రోజుల పాటు రిలే దీక్షలు కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 36 జీవోను వెంటనే అమలు చేయాలని, 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారందరినీ రెగ్యులర్ చేయాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి సహకార శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిజీఆర్ఎస్ ఫిర్యాదులపై స్వతర పరిష్కారం చూపాలి



**రాపూరు,జనవరి6ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై స్వతర పరిష్కారం చూపాలని పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఆరీఫా కోరారు. మంగళవారం ఆమె రాపూరు యంపీడీఓ కార్యలయంలో తహశిల్దార్ లక్ష్మీ నరసింహం,యంపీడీఓ మారెళ్ళ భవానితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు నిర్వహించే పిజీఆర్ఎస్ ఫిర్యాదులపై మండల అధికారులు వెంటనే ఆ అర్జీలను పరిశీలించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ నోడెల్ అధికారులును వీటి పరిశీలన నిమిత్తం నియమించడం జరిగిందన్నారు. తాను మనుబోలు, పొదలకూరు, సైదాపురం, రాపూరు మండలాల్లో ఈ పిజీఆర్ఎస్ అర్జీలు ఎవిధంగా పరిష్కరిస్తున్నారు. అన్న విషయాలను పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారుని నుండి వచ్చిన అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి అ సమస్యను వెంటనే పరిష్కారం చూపలన్నారు. ఒక వెల ఆ సమస్యకు పరిష్కారం చూపకపోతే ఎందువల్ల ఆ సమస్యకు పరిష్కారం చూపలేక పోతున్నారో సంబందింత ఫిర్యాదు దారునికి తెలపాలన్నారు. అర్జీలు ఇచ్చిన ఫిర్యాదుదారునితో మర్యాదగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవితేజ తదితరులున్నారు.

## పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు క్షేత్ర స్థాయిలో పరిష్కారం



**సైదాపురం, జనవరి 6, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో(పీజీఆర్ఎస్) ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు సమస్యలపై క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కారంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల పీజీఆర్ఎస్ నోడల్ అధికారి అసిఫా తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కొంత మంది రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించకుండా విధులకు హాజరు కాకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మే రకు పీజీఆర్ఎస్‌కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు అందినా వాటిని సమగ్రంగా పరిష్కరించి తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని తెలిపారు. గిద్దలూరు గ్రామంలో భూ వివాదంపై వచ్చిన ఫిర్యాదులపై తహసీల్దార్‌తో చర్చించారు. ఆమె వెంట తహసీల్దార్ ఎం.సుభద్ర, ఆర్ఐ ప్రదీప్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగా ప్రవీణ్



**బుచ్చి జనవరి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీకి చెందిన మహిమలూరు ప్రవీణ్‌కుమార్‌ని బిజెపి ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగి నియ మిస్తు భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, నియామక పత్రంఅందజేశారు. ఈసందర్భంగా పలువురు బిజెపి నాయకు లు, కార్యకర్తలు అయనను అభినందించారు. ప్రవీణ్ చిన్నతనం నుండే పార్టీ కార్యక్రమాలలో చురుకగా పాల్గొంటు ,ప్రజల సమస్యల పట్ల పోరాడేవాడు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు భారతీయ జనతాపార్టీ కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరిన్న గుర్తిస్తుందని అన్నారు.బిజెవైఎంలో మండల పార్టీ అధ్యక్షులుగా,అసెంబ్లీ కన్వీనర్‌గా, కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యాక్షులుగా కిసాన్ మోర్చలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసే అవకాశం వచ్చిందని , ఇప్పుడు ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి,వంశీదర్‌రెడ్డి,కి ఓబిసి జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## జెండాదిబ్బలో కార్డెన్ సెర్చ్

### ఇద్దరు సిఐలు, 8 ఎస్ఐలు, 40 మంది కానిస్టేబుల్స్





**సంగం జనవరి 6 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ ఆద్వర్యంలో ఆత్మకూరు సిఐ గంగాదర్,సంగం సిఐ శ్రీనివాసులురెడ్డి , 8 మంది ఎస్ఐలు 40 మంది కానిస్టేబుల్స్‌తో వేకోజాము నుండి కార్డెన్ సెర్చె నిర్వహించారు.ప్రతి ఇల్లు క్షుణ్ణంగా తనీఖి నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎప్‌పి వేణుగోపాల్ మాట్లాడుతు జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాలతో నేరాల నియంత్రణలో భాగంగా తనీఖిలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో కొత్త వ్యక్తులు,అనుమానస్పదంగా ఉన్న వ్యక్తుల సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. యువకులు డ్రగ్స్‌కు బానిసలు కావద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. జెండాదిబ్బకి నైట్ సమయంలో కొత్తవారు వస్తున్నారని తెలిసింది. పూర్తి స్దాయిలో వారి వివరాలు తెలుసుకుంటామని అన్నారు. అలాగే రౌడిషీటర్లను కూడా అదుపులోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు . నిరాలయంత్రణకు ప్రజలకు అవగాహన కూడా కల్పించనున్నట్లు తెలిపారు. జెండాదిబ్బ ప్రశాంతంగా ఉండాలని కార్టెన్ చేయడం జరిందని తెలిపారు.
సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈతనీఖిలలో 56 బైకులు, 8 ఆటోలు సీజ్ చేసినట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో జెండాదిబ్బ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారెడ్డిపాళెంలో హిందూ సమ్మేళనం



**సంగం జనవరి 6 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్టీయ స్వయం సేవక్ సంఘ్ స్వయం సేవకులు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆధ్యాత్మి ప్రవచన బాస్కర భానుడు కోటరాధాకృష్ణమూర్తి ( కందుకూరు), ఆర్ఎస్ఎస్ ప్రాంత కుటుంబ ప్రబోదన్ సంయోజక్ పుట్టా శేషు, మహిళా వక్తగా రాష్ట్రయ సేవిక సమితి ప్రాంత తరుణి ప్రముక్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతు మన సాంప్రదాయాలను,సంస్కృతిని మరచిపోకడదని సూచించారు. ప్రతి ఒక్కరు మత మార్పిడిని అడ్డుకోవాలని,హిందూ మతాన్ని కాపాడు కోవాలని అన్నారు.పాశ్చాత్య పోకడలను విడనాడాలని , మన సంస్కృతి గొప్పతనం తెలుసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబసమేతంగా వారానికి ఒకసారి అయిన ఆలయాలకు వెళ్ళాలని వారు సూచించారు. చిన్న తనం నుండి పిల్లలకు మన సంస్కృతి,సాంప్రదాయాల గురించి తెలియజేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్రయ స్వీయం సేవక్ సంఘ్ స్వయం సేవక్ బొమ్మలాట కోటేశ్వరరావు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై అమెరికా దాడి దుర్మార్గమైన చర్య

### - వామపక్షాలు డిమాండ్



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త** వెనిజులా పై అమెరికా దాడి దుర్మార్గమైన చర్య అని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ అమెరికా వెనిజులా మత్తు పదార్థాలను సరఫరా చేస్తుంది.అనే నెపంతో బాంబులతో దాడు లు చేయడం సరి కాదు అన్నారు. ట్రంప్ వెనిజులా లోని సహజ వనరులను దోచు కోవడానికే ఈ దుర్మా గ్గమైన చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. వెనిజులా అధ్యక్షుడు, ఆయన భార్యను నిర్బంధించి అమెరికాకు తీసుకువెళ్లి విచారిస్తామనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించించారు. అదేవిధంగా అమెరికా వెనిజులాలోని పవర్ గిడ్ పై దాడి చేయడం వలన ప్రజలకు కరెంట్ లేక కష్టాలు పడుతున్నారన్నారు. ఇకనైనా అమెరికా ఆధిపత్య ధోరణిని మానుకొని, వెనిజులా పై యుద్ధం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మణి, ఆడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, వెంకట రామిరెడ్డి, సీపీఐ నాయకులు శశి కుమార్, మీరా భాయి, రిజ్వాన్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర మాటలు మానుకో రోజా

### - రోజాకు నుడా చైర్మన్ కోటంరెడ్డి కౌంటర్



**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త -వైద్యం** టిడిపిది అరాచకపు పాలన అయ్యుంటే మాజీ మంత్రి రోజా క్షేమంగా నగరి వెళ్ళగలిగేది కాదని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకు, రౌడీయిజానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అని ఆయన విమర్శించారు. దాడులు,దౌర్జన్యాలు, హత్యలు చేసి వైసీపీ నేతలు, తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దారుణం అన్నారు. టిడిపి నేతల హత్య కేసులో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంచోడంటూ రోజా వ్యాఖ్యానించడం సిగ్గు చేటు అన్నారు. నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. రోజా కూడా టిడిపిని విమర్శించడం చూస్తుంటే ఏడవాలో నవ్వాలో అర్ధంకావడం లేదన్నారు. టిడిపిని విమర్శించే స్థాయి రోజాకు లేదన్నారు. రోజా ఎంత.. ఆమె బతుకు ఎంతా అంటూ వ్యాఖ్యానించిన కోటంరెడ్డి. ఆమె ఒక వలస పక్షి అంటూ మండిపడ్డారు. టీటీడీ లెటర్స్ అమ్ముకున్న రోజా కూడా మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. అధికారంలోకి వస్తామని వైసీపీ నేతలు పగటి కలలు కంటున్నారని, అది జరగదన్నారు. గత ప్రభుత్వంలో రిజర్వాయర్స్‌కి నిధులు కేటాయించిన వేస్ట్ ముఖ్యమంత్రి జగన్ అంటూ మండిపడ్డారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే పట్టించుకోలేదన్నారు. సోమశిల ఆఫ్రాన్‌కి నిధులు ఇవ్వమంటే జగన్ పైసా కూడా విడుదల చేయలేదని, టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతున్నా. రోజా కళ్ళున్న కాబోదిలా మాట్లాడుతుందన్నారు. ఎవరు అమలు చేయలేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. జగన్ అరాచక పాలన చూసి ఒక్క పరిశ్రమ కూడా ఏపికి రాలేదన్నారు. పోలవరం, అమరావతి, నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఆడుదాం అంధ్ర కార్యక్రమంలో అవినీతికి పాల్పడ్డ రోజా, నీతి వ్యాఖ్యాలు వల్లించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవినీతి అక్రమాలు రౌడీయిజాలు చేసే ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని కోటంరెడ్డి హెచ్చరించారు.

## అడవయ్య కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త** గూడూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆడవయ్య కాలనీలో ఉన్నతాది. కారు ల ఆదేశాల మేరకు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ సందర్భంగా ప్రజలతో రోడ్డు భద్రత, గంజాయి వినియోగం నివారణ, సైబర్ నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు ఇతర అక్రమ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తమ పరిసరాలలో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు గమనించినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే డయల్ 112 అత్యవసర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు, రూరల్ సిఐలు కిషోర్ బాబు, శేఖర్ బాబు, శ్రీనివాసులు, ఎస్ఐలు సురేష్ బాబు, మనోజ్ కుమార్, తిరుపతయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చాగణంలో వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్ కార్యక్రమం

**సైదాపురం, జనవరి 6, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు ప్రజల ముంగిటే పరిష్కారం చేసేందుకు చేపట్టిన వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్ కార్యక్రమం బుధవారం మండల పరిధిలోని చాగణం గ్రామంలో మొదటి విడతగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొంటారని రెవెన్యూ సమస్యలు, ఇతర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆమె అన్నారు.

## చలికాలంలో కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ తీవ్ర పెరుగుదల

### - వృద్దులకే కాదు, జీఈఎన్ జెడ్ వరకు ప్రభావం మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ కే.శశిధర్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 6,ప్రభాతవార్త -వైద్యం** ప్రతి చలి కాలంలో దేశ వ్యాప్తంగా ఆర్థోపెడిక్ విభాగాల్లో కీళ్ల నొప్పులు, ఆర్థఐటిస్ సమస్యలతో వచ్చే రోగుల సంఖ్య 20-30 శాతం వరకు పెరుగుతున్నట్లు వైద్యులు గమనిస్తున్నారు. ఒకప్పుడు ఈ సమస్యలు 60 ఏళ్లు పైబడిన వారికే పరిమితమయ్యేవి. కానీ ఇప్పుడు యువత, ముఖ్యమంగ్రా జీఈఎన్ జెడ్, వర్క్‌ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులలోనూ ఈ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. చలి కాలంలో శరీరంలో రక్త ప్రసరణ తగ్గడం, కీళ్ల చుట్టూ కండరాలుగట్టిపడటం,ఇప్పటికే ఉన్న ఆర్థరైటిస్ మరింత ముదిరిపోవడం సాధారణం. అయితే ఇటీవల అధ్యయనాలు ఆందోళన కలిగించే మరో వాస్తవాన్ని వెల్లడిస్తున్నాయి. భారతీయ జీవన శైలి సర్వేల ప్రకారం 35 ఏళ్ల లోపు వయసు వారిలో సుమారు 40 శాతం మంది ఉదయాన్నే కీళ్ల గట్టితనంను అనుభవిస్తున్నారు. జెఈఎన్ జెడ్ వృత్తి నిపుణుల్లో ప్రతి నలుగురిలో ఒకరికి వారానికి కనీసం ఒక్క సారి మోకాలి లేదా వెన్నునొప్పి వస్తోంది. మహిళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోంది. హార్మోన్ల ప్రభావం, కండరాల బలం తక్కువగా ఉండటం వంటివి కారణంగా మహిళల్లో ఆర్థరైటిస్ ప్రమాదం పురుషుల కంటే 1.5 నుంచి 2 రెట్లు ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 55 ఏళ్ల పైబడిన వారిలో అయితే డిసెంబర్- జనవరి నెలల్లో 60 శాతం మందికి కీళ్ల నొప్పులు, కదలికలో ఇబ్బందులు పెరుగుతున్న గణాంకాలు సూచిస్తున్నాయి. యువతలో ఈ సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం జీవనశైలి. రోజుకు 8 గంటలకు పైగా కూర్చుని పని చేయడం, ఎక్కువ స్క్రీన్ టైమ్, తప్పు భంగిమ, ఎండలోకి వెళ్లకపోవడం వల్ల విటమిన్ డి లోపం వంటి అంశాలు బిహేవియరల్ ఆర్థరైటిస్ అనే కొత్త సమస్యకు దారి తీస్తున్నాయి. పరిశోధనల ప్రకారం రోజుకు 8 గంటలకు మించి కూర్చుంటే దీర్ఘకాలిక కీళ్ల, కండరాల నొప్పుల ప్రమాదం 60 శాతం వరకు పెరుగుతుంది. చలి కాలంలో కదలిక మరింత తగ్గితే ఈ ప్రమాదం రెండింతలు అవుతుంది. చాలా మంది గమనించని మరో అంవం కుటుంబ స్థాయి ప్రభావం. ఇంట్లో ఒక వ్యక్తి ఈవెన్ యువకుడైన లేదా వృద్దుడైనా చలి కాలంలో కదలిక తగ్గితే, అది మొత్తం కుటుంబ జీవనశైలిని ప్రభావితం చేస్తుంది. భోజన అలవాట్లు, నిద్ర, రోజువారీ పనులు, మానసిక ప్రశంతత, ఆల్ మీద నెమ్మదిగా ప్రభావం పడుతుంది. కీళ్ల నొప్పి కేవలం వైద్య సమస్య మాత్రమే కాదు. ఇది కుటుంబ జీవన గమనాన్ని కూడా నిశ్శబ్దంగా మందగిస్తుంది. ఈ సందర్భంగా మెడికవర్ , నెల్లూరు ఆసుపత్రుల ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ కే.శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ చలి కాలంలో కీళ్ల నొప్పులు సహజంగా పెరుగుతాయి. కానీ రోజు వారీ జీవితంలో కదలికను తప్పనిసరిగా చేర్చాలి. ప్రతి 45-60 నిమిషాలకు చిన్న స్ట్రెచింగ్ చేయడం, ఎండలో కొద్ది సేపు నడవడం, విటమిన్ - డి స్థాయిలను కాపాడుకోవడం ద్వారా కీళ్ల ఆరోగ్యాన్ని దీర్ఘకాలం రక్షించుకోవచ్చు. ఇది వృద్దులకు మాత్రమే కాదు, యువతకు కూడా చాలా అవసరం అని తెలిపారు. ఇంట్లో ఒక వ్యక్తికి కీళ్ల నొప్పులు పెరిగితే, అది మొత్తం కుటుంబ జీవనశైలిపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. కదలిక తగ్గితే రోజు వారి పనులు, నిద్ర మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటాయి. అందుకే చలికాలంలో చిన్న చిన్న అలవాట్లు పాటించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## కరెంటోళ్ల జనబాట కార్యక్రమం



**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త -వైద్యం** జిల్లా అంతటా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలోని బీవీ నగర్ సెక్షన్- నక్కలగుంట ప్రాంతంలో పర్యటించి, అక్కడి వినియోగదారులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి విద్యుత్ సబంధిత సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో మా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్ కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించబడుతుందని వివరించారు. జిల్లా అంతటా అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఫీల్డ్‌లో గుర్తించిన లూజ్ లైన్లు, డ్యామేజ్ అయిన పోల్స్, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, చెట్లకొమ్మలు విద్యుత్ లైన్లను తాకడం కండక్టర్ డ్యామేజ్ వంటి సమస్యలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను మోస్ట్ ఇంపార్టెంట్, ఇంపార్టెంట్‌గా వర్గీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని, కొన్ని ఫిర్యాదులకు ఆర్థిక కట్టుబాట్లు అవసరమవుతాయని కూడా తెలిపారు. ఫీల్డ్ పర్యటనలో వినియోగదారుల నుంచి వచ్చిన స్పందనపై వివరాలు సేకరిస్తున్నామని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థినుల వెతలు తీర్చిన విపిఆర్



**అనుమసముద్రంపేట, జనవరి6 ,ప్రభాతవార్త:** ఇటీవల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏఎస్‌పేట కెజిబివికి వెళ్ళిన ఎంపి వేమిరెడ్డి త్వరలో పరిక్షలు ఉండగా విద్యుత్ సమస్యలున్నాయని విద్యార్థులు వేమిరెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధులతో ఇన్వర్టర్లను ఏర్పాటు చేశారు. ఎంపి వేమిరెడ్డి మాట ఇస్తే తప్పకుంటా ఆదుకుంటారని మరోసారి రుజువైంది. కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిలు తెలుపగా స్పందించిన ఆయన ఇన్వర్టర్లను ఏర్పాటు చేయించి వారి వెతలను తొలగించారు. గత నెల 31న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తో కలిసి ఏఎస్‌పేట మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పర్యటిస్తున్న సందర్భంగా విద్యార్థినిలతో ఎంపి వేమిరెడ్డి, మంత్రి ఆనం, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ముచ్చటించారు. ఈసందర్భంగా తాము కరెంట్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని త్వరలో పరిక్షలు ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా ఇన్వర్టర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. వెంటనే స్పందించిన ఎంపి వేమిరెడ్డి నాడు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు తమ సిబ్బందిని పంపి ఎస్టిమేషన్ వేయించారు. ఉన్న గదులకు ఎంత కెపాసిటీ సరిపోతుందో ఆరాతీయించారు. దాంతో 100లైట్లు, 32ఫ్యాన్లు పనిచేసేలా 2 ఇన్వర్టర్లు , 8బ్యాటరీలు పాఠశాలలో ఇన్‌స్టాల్ చేయించి విద్యార్థినిల సమస్యలను పరిష్కరించారు. ఈసదర్భంగా పాఠశాల ప్రిన్స్‌పాల్ బి.శ్రీలక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు, ఎంపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘాల సిబ్బందిచే

### రిలే నిరాహార దీక్షలు



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఎంతో కాలంగా పరిష్కారం కానీ వివిధ డిమాండ్లపై ఆందోళన కార్యక్రమంలో భాగంగా మన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గల బ్రాంచ్ల ముందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది రిలే నిరాహార దీక్ష కార్యక్రమం ఉమ్మడి నెల్లూరు జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా గూడూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ హరికృష్ణ కుమార్ సూపర్వైజర్స్ రామ్ సాయి చంగయ్య, గూడూరు నంబర్ 24 సీఈవో యనమల నారాయణ జయంపు సీఈవో నారాయణరెడ్డి సహకార సంఘాల సిబ్బంది పాల్గొని డిమాండ్స్ పై నినాదించారు. గుడూరు నియోజకవర్గం నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బందికి రావలసిన వేతనాలు36 జీవోను వెంటనే అమలు చేయాలి ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకే పెంచాలి 2019 తర్వాత జాయిన్ అయినా ఉద్యోగస్తుల్ని రెగ్యులర్ చేయాలి 2019, 2024 సంవత్సరంలో జరగాల్సిన వేతన సవరణను వెంటనే అమలు చేయాలని ఉద్యోగస్తులకు హెల్త్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని పదవి విరమణ సమయంలో ఇస్తున్న గ్రాడ్యుటి 2.10 లక్షలు పెంచాలని ఈ డిమాండ్లపై మంగళవారం గూడూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విజయవాడకు జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది, యూనియన్ జేఏసీ పిలుపు మేరకు విజయవాడలో 36 జీవన పూర్తిస్థాయిలో అమలు చేయాలని పదవీ విరమణ వయసును 60 నుండి 62 సంవత్సరాలు పెంచాలని 2019 తర్వాత సంఘాలలో చేరిన వారిని రెగ్యులర్ చేయాలని గ్రాట్యూటీ పది లక్షలకు పెంచాలని తదితర డిమాండ్స్ పై ఆందోళన కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామానాయుడు, ట్రెజరర్ మల్లికార్జున్ గౌడ్, వివిధ బ్రాంచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించి చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం



**పొదలకూరు జనవరి 6, ప్రభాతవార్త** గతంలో ఎప్పుడూ చార్జీలను పెంచడమే చూశాం కూటమి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించింది వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారు. యూనిట్ పై రూ.13 పైసలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిది పొదలకూరు మండలం పార్లపల్లిలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి